జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, మే 31, 2024 పేజీలు : 08



## సమయం లేదు



2లో..

పనులు పది కాలాలపాటు మన్నికగా ఉండాలి
విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు నిర్వహించాలి
కలెక్టర్ పమేలా సత్పతి
అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలించిన కలెక్టర్

## పుస్తకాల రేట్లు తగ్గినయ్



- ఒక్కో టెక్స్ట్ బుక్కై రూ.10 నుంచి రూ.74 వరకు తగ్గించిన సర్కారు
- ఒక్కో క్లాస్కు రూ.200 నుంచి రూ.370 దాకా తగ్గే అవకాశం
- పేరెంట్స్ కు పుస్తకాల భారం నుంచి కొంత ఊరట
- పేపర్ మందం కూడా తగ్గించిన ప్రభుత్వం
- స్టూడెంట్లకూ తగ్గనున్న బ్యాగ్ మోత

శంకరపట్నం, మే 30 (ప్రజా జ్యోతి) , 2024-2025విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. విద్యార్థులకుభారంగా మారిన పాఠ్యపుస్తకాల ప్రభుత్వం ధరలను కొంతమేర తగ్గించింది. ఒక్కో పుస్తకంపై కనీసం రూ.10 నుంచి రూ.74 వరకు తగ్గించింది. దీంతో ఒక్కో క్లాస్కు రూ.200 నుంచి రూ.370 దాకా రేటు తగ్గనుంది. అన్ని మీడియాలకు చెందిన పుస్తకాల ధరలూ తగ్గనున్నాయి. సర్కారు నిర్ణయంతో పేరెంట్స్ కు పుస్తకాల భారం నుంచి కొంత ఊరట లభించినట్టు అయింది. మరో పక్క పుస్తకాల పేపర్ మందం తగ్గించి. స్టూడెంట్ల బ్యాగు మోతను తగ్గించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంజూన్ 12 నుంచి 2024-25 కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 60 లక్షల మంది వరకు చదువుతున్నారు. ప్రైవేటు బడుల్లో చదివే పిల్లల కోసం ఇప్పటి నుంచే పుస్తకాలు, బ్యాగులు, షూస్ తదితర వస్తువులు కొనే పనుల్లో పేరెంట్స్

మిగతా 2లో..

## త్వరితగతిన మండల పాయింట్లకు పాఠ్యపుస్తకాలను తరలించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
విద్యార్థులకు పంపిణీ చేసేందుకు జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలు
స్వశక్తి మహిళా సంఘాలచే విద్యార్థులకు 60 వేల పాఠశాల ఏకరూప దుస్తుల రూపకల్పన
పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాఠ్య పుస్తకాల గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2లో..

## పగడ్బందీగా గ్రూప్ పరీక్షలు

- పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




2లో..

## కొండగట్టు పుణ్యక్షేత్రంలో ప్రారంభమైన పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు



మల్యాల, మే 30 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో జూన్ 1 తేదీ శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మే 29 బుధవారం సాయంత్రం యగశాల శుద్ధి,పుణ్యాహవచనం,అఖండ దీపస్థాపన అంకురార్పణతో ప్రారంభమై 30 వ తేదీ గురువారం ఉదయం 6 గంటలకు యగశాల శుద్ధి,పుణ్యాహవచనం,అంకురార్పణ, అఖండ దీపస్థాపన, స్వస్తి వాచనము,రక్షాబంధనము, ఋత్విక్ వరణము,అరుణి మధనము, దేవతాహ్వానము,అగ్ని ప్రతిష్ట హవనము, అభిషేకములు, ధ్వజారోహణము, నవ గ్రహ స్థాపన,పారాయణాలు నైవేధ్యము,తీర్థ ప్రసాద వినియోగము.సాయంత్రం 5 గంటలకు హోమము, మహా నైవేధ్యము, మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వినియోగము,సాంస్కృతిక

మిగతా 2లో..

## యావత్ తెలంగాణ ఒక్కటే అనే నీతిని జగానికి చాటుదాం



8లో..

తెలంగాణ కీర్తి, ఆర్తి, పోరాటం, చైతన్య ప్రతీకలకు చిహ్నంలో స్థానం
తెలంగాణ గీతం, చిహ్నంపై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం
ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



# సమయం లేదు

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పది కాలాల పాటు మన్నికగా ఉండేలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. దీంతోపాటు నాణ్యవంతంగా పనులు నిర్వహించాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాకతీయ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత వ్యయంతో పనులు చేపట్టారు.. ఏమేమి పనులు పూర్తి చేశారు. ఇంకా ఏమి పనులు మిగిలి ఉన్నాయి. ఎప్పుడు పూర్తి చేస్తారు. అని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. దీంతోపాటు పనులు నాణ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని, సరిగా పనులు చెయ్యకపోతే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పాఠశాలల్లో పాత ఫర్నిచ ర్, పాత పుస్తకాల లిస్టు తయారు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. వాటిని స్థానికంగానే విక్రయించాలని, వచ్చే డబ్బులతో విద్యార్థులకు మంచి పోషకాహారంతో భోజనం అందించాలని సూచించారు. పనికి వచ్చే ఫర్నిచర్ ను మాత్రం మరమ్మత్తు చేయించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులన్నీ జూన్ 4వ తేదీలోగా పూర్తి కావాలని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీ రికార్డులు సైతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడ జరగవద్దని, సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్లు నిత్యం పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. తాగునీటి వసతి విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు టాయిలెట్స్ నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటినీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, స్పెషల్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య, ఈడబ్ల్యూ ఐడీసీ డీఈ నాగేశ్వర చారి, కాకతీయ కాలనీ పాఠశాల హెచ్ఎం షహనాజ్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టు పుణ్యక్షేత్రంలో ప్రారంభమైన

## పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి..
భక్తి కార్యక్రమాలు నిర్వహించారు.



**భద్రాచలం నుండి పట్టు వస్త్రాలు**

పెద్ద హనుమాన్ జయంతికి ఆంజనేయ స్వామి కి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానము భద్రాచలం నుండి ఆనవాయితీగా పట్టు వస్త్రాలు కార్యనిర్వహణాధికారి అర్చక స్వాములు తీసుకురాగా వై జంక్షన్ నుండి అధికారులు అర్చకులు సిబ్బంది 12 రకాలైన కళాబృందములతో నాదస్వరముతో కోలాటములు యక్ష జ్ఞానము 108 దీపాల ప్రదర్శనతో ఒగ్గుడోలు ప్రదర్శనలతో శోభాయాత్రగా ఊరేగింపుతో తీసుకువచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

**ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం**

పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండపైకి భక్తులకు ఉచిత బస్సు ప్రయాణం కొరకు రెండు బస్సులను ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రారంభించారు. దీక్షా స్వాములు భక్తులు కొండపైకి చేరుకొని తలనీలాలు సమర్పించుకొని కోనేటిలో పుణ్య స్థానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకుంటున్నారు ఆలయ అధికారులు ఇలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లను చేస్తున్నారు.

# పుస్తకాల రేట్లు తగ్గినయ్

మొదటిపేజీ తరువాయి..
నిమగ్నమయ్యారు. మార్కెట్లో జూన్ ఫస్ట్ వీక్ నుంచి కొత్త పుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పుస్త కాల రేట్లు తగ్గించేందుకు సర్కారు నిర్ణయం తీసుకున్నది. 2023-–24 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాసు మొత్తం పుస్తకాలకు రూ.1,482 కాగా.. ఈసారి ఆ ధర రూ.1,126 కు తగ్గింది. అంటే.. ఒక్క క్లాసుకే రూ.356 తగ్గినట్టు అయింది. దీంతో పేరెంట్స్కు కొంత ఊరట లభించనుంది.

**బ్యాగ్ బరువూ తగ్గింది..**

2023–24 విద్యా సంవత్సరంలో పుస్తకాల్లోని లోపలి పేజీలకు 90 జీఎస్ఎం (గ్రామ్స్పర్ స్క్వేర్ మీటర్) కాగితాన్ని, కవర్ పేజీలకు 220 జీఎస్ఎం కాగితాన్ని వాడారు. కానీ, ఈ విద్యాసంవత్సరం ప్రింట్ చేసిన పుస్తకాల్లోని లోపలి పేజీలకు 70 జీఎస్ఎం కాగితం, కవర్ పేజీలకు 200 జీఎస్ఎం కాగితం వినియోగించారు. దీంతో పుస్తకాల్లోని పేపర్ మందం తగ్గడంతో ఒక్కో క్లాసుకు కేజీ దాకా బరువు తగ్గనుంది. ఉదాహరణకు ఇప్పటి వరకు టెన్త్ పాఠ్యపుస్తకాల బరువు 4 కిలోల దాకా ఉండగా.. ప్రస్తుతం అది 3 కిలోలకు తగ్గనున్నది.

**పేపర్ ధర తగ్గడంతోనే..**

గతేడాది విద్యా సంవత్సరంతో పోలిస్తే మార్కెట్లో పేపర్ రేట్ తగ్గింది. 2023–24 విద్యా సంవత్సరంలో ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.1.21 లక్షలు ధర ఉండగా.. ఈ సారి రూ.1.04 లక్షలకు తగ్గింది. దీంతో సర్కారు కూడా డబ్బులు మిగిలించుకోకుండా.. ప్రైవేటు విద్యార్థులపై భారం పడకుండా పుస్తకాల ధరను తగ్గించేందుకు నిర్ణయంతీసుకున్నది.

**ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు**

ప్రైవేటు స్కూల్ విద్యార్థులకు జూన్ 3 నుంచి పుస్తకాలను మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే దుకాణాల్లో పుస్తకాలను అమ్మాలి. ఎక్కువ ధరకు అమ్మితే మాకు ఫిర్యాదు చేయాలి. వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.తెలంగాణప్రభుత్వ స్కూళ్ల లో విద్యార్థులకు స్కూళ్లు రీఓపెన్ రోజే పుస్తకాలను అందించేందుకు ఏర్పాట్లు చేశాం.

# త్వరితగతిన మండల పాయింట్లకు పాఠ్యపుస్తకాలను తరలించాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -30: పాఠ్యపుస్తకాలను గోడౌన్ నుంచి త్వరితగతిన మండల పాయింట్లకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాఠ్యపుస్తకాల గోడౌన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో చదివె విద్యార్థుల కోసం జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. పాఠ్య పుస్తకాల గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రతి విద్యార్థికి పాఠశాల పున: ప్రారంభించే రోజు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, పాఠశాల ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు చేరుకున్న 2 లక్షల 40 వేలకు పైగా పాఠ్య పుస్తకాలను త్వరితగతిన మండల పాయింట్లకు అందజెయాలని మండల పాయింట్ల నుంచి ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా పక్కాకార్యాచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హమాలీలతో కలిసి పాఠ్య పుస్తకాలను వాహనంలోకి ఎక్కించి, సజావుగా తరలించాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 60 వేల పాఠశాల ఏకరూప దుస్తులు స్వశక్తి మహిళా సంఘాలచే తయారు చేయించి పంపిణీ చేయాలని, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి త్వరితగతిన డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్య బోధన అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య, ఉచితంగా స్కూల్ యూనిఫామ్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నామని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ రవీందర్, జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా. పి.ఎమ్ షేక్, ఎంఈఓ సురేందర్,హెడ్ మాస్టర్ ఎస్ పురుషోత్తం, పాఠశాల ఇంచార్జ్ బి.రామేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బందీగా గ్రూప్ పరీక్షలు

జగిత్యాల ప్రతినిధి, మే 30 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్ - 1 పరీక్ష ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాలులో కోర్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 1 పరీక్షను టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు 22 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, 22 మంది పరిశీలకులు, 22 మంది డిపార్టుమెంటల్ అధికారులను, నలుగురు రూట్ అధికారులు, నలుగురు సహాయ రూట్ అధికారులు, నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 157 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 పరీక్ష కేంద్రాల్లో జగిత్యాలలో 18, జేఎన్టీయూలో ఒకటి, కోరుట్లలో 3 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రూప్ 1 పరీక్షకు 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకరను నియమించినట్లు తెలిపారు. జూన్ 9న జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు నిశిత పరిశీలన చేసి పంపించడం జరుగుతుందని, ఉదయం 9-30 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్తులెవరు అనుమతి లేని వస్తువులు పరీక్ష హాల్ లోకి తీసుక వెళ్లరాదని తెలిపారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీసం మూడు సీసీ కెమెరాలు అమర్చడం, అవసరమైన పక్షంలో అదనంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను సంబంధిత తహసీల్దార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే రూట్లలో సమయానికి ముందే ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజ ర్ ను ఆదేశించారు. పరీక్ష నిర్వహించి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, కాన్ఫిడెన్షియల్ మెటిరియల్ ను సురక్షింతంగా ఉంచాలని పోలీసు అధికారులను కోరారు. రూట్ అధికారులు ముందే ఆయా రూట్లలో పర్యటించాలని సూచించారు. అభ్యర్థులను ఎలాంటి ఎలక్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయంనకు ముందే అభ్యర్థులు వారి కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలని తెలిపారు. జూన్ 3 నుండి 11 వరకు జరిగే పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో సుమారు 700 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, రీజనల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఆర్డీఓలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, డీఎస్పీ రవీందర్, డీఎంఅండ్ హెచ్ఓ శ్రీధర్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

వేములవాడ, మే 30, (ప్రజాజ్యోతి): చందుర్తి పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణపైలోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పేట్రోలింగ్ను పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టీకాల్స్ పనితీరు పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సిఐ వేముకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.





## అంటరానితనం నిర్మూలనకు అందరూ కంకణబద్ధులు కావాలి

**తహసిల్దార్ జహేద్ పాషా**

కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), మే 30: అంటరానితనం నిర్మూలనకు అందరూ బాధ్యతగా తీసుకొని నిర్మూలించాలని తహసిల్దార్ జహేద్ పాషా సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ గ్రామంలో గురువారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించారు వాడలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్ ఆర్ ఐ ఉదయశ్రీ సెక్రటరీ మల్లేశ్వరి కానిస్టేబుల్ అశోక్ సిఆర్పి కుమార్ రెవెన్యూ సిబ్బంది అన్వర్ వెంకటేష్ వీఆర్ఏలు భాష మోహన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**బొమ్మల గుడిలో అన్నదానం**

**రక్తదానం చేసిన యువకులు**

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు**



జమ్మికుంట, మే30( ప్రజా జ్యోతి): తెలంగాణ పరిశ్రమలు, ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మికుంట పట్టణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం బొమ్మల గుడి శివాలయంలో అన్నదానం చేశారు. మంత్రి జన్మదినం సందర్భంగా కొంతమంది యువకులు రక్తదానం నిర్వహించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. తండ్రి శ్రీపాదరావు వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని రాష్ట్ర రాజకీయాల్లో శ్రీధర్ బాబు తనదైన మార్క్ వేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేశిని కోటి, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు వీరన్న, రాము, హుజరాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు సజ్జు,పర్లపల్లి నాగరాజు, రవి, సలీం, పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 30: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు  గా జన వీర సదయ ఆధ్వర్యంలో  రాష్ట్ర ఐటి  పరిశ్రమల శాఖ మంత్రి మంతిని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను గురువారం రోజుల ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోసింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ పెద్ద రా తూ పల్లి సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య మాజీ సర్పంచులు మాదాసి సతీష్ తుల మనోహర్రావు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు రమేష్ యువత అధ్యక్షుడు రాణవేన క్రాంతి నాయకులు సబ్బని రాజమల్లు బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు మొండిచేయి

**రాష్ట్రంలో పేర్ల మార్పిడి తప్ప అభివృద్ధి లేదు**

**ఇచ్చిన హామీలు అమలు పర్చండి**

**జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**



జమ్మికుంట,మే30( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేక కొనసాగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎంతగానో మేలు చేసిందని భావించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన మొండి చేయి చూపించిందని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏఒక్క అంశం కార్యచరణ దాల్చలేదని వారు గుర్తు చేశారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మరి ఏదీ కూడా కార్యచరణ దాల్చలేదని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రోడ్డు రవాణాకు వాహనాలల సంబంధించిన టీఎస్ నుండి టీజీ మార్చడం తప్ప వారు చేసింది ఏది లేదని ఎద్దేవా చేశారు.. గత ప్రభుత్వం తెలంగాణ అధికారం ముద్ర ఏర్పాటు చేసిన పది సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు కూడా దానిపైన అభ్యంతరం చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాజముద్రలో మార్పులు చేయడం ఒక సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేయడానికి ఇవి ఒక కారణాలుగా చూయించి సమయాన్ని వృధా చేయడం తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎన్నికల కోడ్ అనంతరం ప్రజా సమస్యల పైన నిరంతరం పాలన చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుతం వానకాల సీజన్ రాబోతున్న సందర్భంలో విత్తనాలు,ఎరువుల కొరత రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలన కూడా తెలంగాణ ద్రోహులు చెప్పిన విధంగానే పనిచేస్తుందని అన్నారు... రేవంత్ రెడ్డి పాలన పిచ్చి తుగ్లపాలన తలపిస్తుందని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని హుతువు పలికారు

# కార్మిక రాజ్య స్థాపన  సిఐటియు లక్ష్యం

**జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



సుల్తానాబాద్ మే 30 (ప్రజా జ్యోతి) సిఐటియు 54 ఆవిర్భావ  దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పూసాల పెద్దమ్మ తల ఆలయంలో సరళీకృత  విధానాలు– సవాళ్లు– కార్మిక వర్గం కర్తవ్యం అని అంశంపై సెమినార్ నిర్వహించారు.ఇందులో ముఖ్యఅతిథిగా  సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరబెల్లి ముత్యంరావు పాల్గొని మాట్లాడుతూ సిఐటియు 1970 మే 30న ఐక్యత పోరాటం నినాదంతో ఆవిర్భవించిందని, గత 54 సంవత్సరాలుగా సీఐటీయూ కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజులేని సమరశీల పోరాటాలు నిర్వహించిందని, ఉద్యమాలు, సమ్మెలో నిర్వహించి భారత కార్మిక వర్గాన్ని ఏకధాటి మీదికి తీసుకొచ్చి ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటించిందని అన్నారు, ప్రస్తుతం ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలని అంతిమ లక్ష్యంతో పని చేస్తున్న ఏకైక విప్లవ కర ట్రేడ్ యూనియన్ సిఐటియు అని అన్నారు.సరళి కృప హార్ధిక విధానాల పేరుతో1991 నుండి 2004 వరకు పాలకవర్గాలు అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడానికి జరిగిన 22 దేశవ్యాప్త సమ్మెలో కీలక పాత్ర పోషించిందని ఉన్నారు. హక్కులు, సౌకర్యాలు, చట్టాల రక్షణ కోసం దేశంలోని కార్మికవర్గం ఐక్యంగా సమరసింహ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య. గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు. ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌడ్ల బ్రహ్మచారి. బండారి స్వామి. ప్రసాద్. బండారి రమేష్. రవీందర్. ఓదెలు. లింగయ్య. రాజు. రాజమౌళి. ఓదెలు. సంపత్. లక్ష్మయ్య. వెంకటేష్. రాజేష్. రాకేష్. తిరుపతి రెడ్డి. మంజూర్. విలాస్. స్వామి. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ హాస్టల్ పునః ప్రారంభించడానికి పరిశీలించిన అధికారులు



గంభీరావుపేట మే 30 (ప్రజా జ్యోతి): మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ విజ్ఞప్తిని స్పందించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మార్చి 3 నాడు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను తన నివాసంలో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలో మూతబడి ఉన్న బీసీ హాస్టల్ ను పునః ప్రారంభించి సుదూర ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు వసతి కల్పించి మెరుగైన విద్య కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. స్పందించిన మంత్రివర్యులు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ ను వెంటనే విచారణ చేసి ఈ విద్యా సంవత్సరంలోనే బీసీ హాస్టల్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు బీసీ హాస్టల్ ను పరిశీలించిన జిల్లా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని సంపూర్ణ ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలోని మూతబడి ఉన్న బీసీ హాస్టల్ ను రాష్ట్ర బీసీ కమిషనర్ ఆదేశాలనుసారం ఈరోజు బీసీ హాస్టల్ పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది ఇట్టి పరిశీల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ తను స్వయంగా కలియ తిరుగుతూ ఇక్కడ ఉన్నటువంటి ఇబ్బందులపై అధికారులకు వినతి పత్రం ఇచ్చి ఈ విద్యా సంవత్సరంలోనే బీసీ హాస్టల్ పునః ప్రారంభించాలని ప్రస్తుతం హాస్టల్ భవనానికి రిపేర్ చేపించి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్యాల రాజు వీర్ వాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు స్వీట్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచి తుల



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 30 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గల హనుమాన్ భక్తులకు మాజీ సర్పంచ్ తుల మనోహర్రావు గురువారం రోజున స్వీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు సన్నాయి టెంకం శివరామకృష్ణ గ్రామస్తులు పోగుల రమేష్ రాజు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన - అదనపు కలెక్టర్ దివాకర



బీరుపూర్ (సారంగాపూర్), మే 30 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ లచ్చక్కపెట్ నాగునూర్ గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర పర్యటించారు. మండలంలోని లచ్చక్కపేట నాగునూరు గ్రామాల మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్ష పాఠశాలల అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. మండలంలో గుర్తించబడిన 10 పాఠశాలల నిర్మాణ పనులను 31వ తారీఖు వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు కావాల్సిన అన్ని వసతులు కల్పించాల్సిందిగా పనులలో నాణ్యత ఉండేటట్లుగా అధికారులు చూడాలని దివాకర కోరారు. ఎంపిడిఓ లచ్చాలు, ఎంపీవో శశికుమార్ రెడ్డి, కార్యదర్శులు సుప్రియా, ఇంతియాజ్, ఎంఈఓ భీమయ్యా, పంచాయతీరాజ్ ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈ, ప్రధానోపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

# విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి



ఇల్లంతకుంట మే 30 ( ప్రజా జ్యోతి) రైతుల విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఏఈఓ గంగా అన్నారు . మండలంలోని వంతాడుపుల గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగువారినిపల్లి ,నారెడ్డిపల్లి , జంగం రెడ్డిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వారికి వివరించారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలి,విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి,కొనుగోలు రసీదు మీద విత్తన కంపెనీ పేరు దాని రకం బ్యాచ్ నెంబర్ ప్లాట్ నెంబర్ రేటు తయారైన తేదీ ముగిసిన తేదీ వంటివి ఉన్నాయా లేదా సరిచూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ రైతులు తదితరులు పాల్గొన్నారు



## గడువులోగా స్కూల్ యూనిఫాంలు అందించారు

ఇల్లంతకుంట మే 30 (ప్రజా జ్యోతి) మండలం లో కందికట్కూర్, గాలిపల్లి గ్రామాల్లో మహిళా మండల సభ్యులు కుట్టుతున్న స్కూల్ యూనిఫామ్ సెంటర్స్ ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పలు సూచనలు చేశారు. దుస్తులు కుట్టడంలో నాణ్యత పాటించాలని, గడువులోగా ఒక జత తప్పనిసరి అందించాలని తెలిపారు. వారం రోజుల్లో రెండవ జత క్లాత్ వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీయం సుధారాణి, ఏపీయంలు శ్రీనివాస్, వాణి శ్రీ, సీసీలు వెంకటేశం, రాంచంద్రారెడ్డి, రాజేశ్వరి, మండల సమాఖ్య ఓబీలు, వీఓఏలు స్టిచింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్ మే 30 (ప్రజా జ్యోతి) ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని వికలాంగుల పునరావస కేంద్రంలో వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన ఆరో వార్డు కౌన్సిలర్ వరప్రదీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని రాజకీయంలో మరింత ఉన్నత పదవులను ఆశించాలని తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని , భగవంతుని కోరుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవేందర్ కుమార్ ,దుర్గయ్య ,శంకర్,కిరణ్ , రాకేష్, హేమన్ రాజ్ ,సదనందం పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం

కథలాపూర్, మే 30 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో వెలిసిన శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుండి స్వామి వారికి మంగళ స్నానాలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు. కళ్యాణోత్సవం అనతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.



### పాఠశాల పున ప్రారంభానికి ముందే

# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మొదటి దశ 25వేల రూపాయల నిధితో పాఠశాలకు ఉన్న చిన్న చిన్న అవసరాలను పూర్తి చేయాలి**
**టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలి**
**పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -30: పాఠశాల పున:ప్రారంభ సమయానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి విద్యార్థుల కోసం పాఠశాలను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో ఉన్న వసతులు వంటి అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బాలికలకు బాలురకు ప్రత్యేకంగా టాయిలెట్లు అవసరమైన మేర నిర్మించాలని, 10 మంది బాలికల ఒక టాయిలెట్ ఉండాలని, బాలుర కోసం అధికంగా యూరినల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన చిన్నచిన్న వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీల వద్ద మొదటి దశ లో 25 వేల రూపాయల నగదు అందుబాటులో ఉంచిందని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా అత్యవసర నిధుల కింద అమ్మ ఆదర్శ కమిటీలు ఖర్చు చేయవచ్చని, సంబంధిత బిల్లులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న రిపేర్లు, తరగతి గదిలో అవసరమైన ట్యూబ్ లైట్ , ఫ్యాన్, ఇతర సామాగ్రిని ఎటువంటి అనుమతి లేకుండా అమ్మ ఆదర్శ కమిటీలు తమ వద్ద ఉన్న 25 వేల రూపాయలతో నేరుగా కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించి అనుమతులు జారీ చేస్తే ప్రతిపాదనల్లో 25% మేర మొబలైజేషన్ అడ్వాన్స్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంబించే సమయానికి ప్రతిపాదిత అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిచేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాబోయే విద్యా సంవత్సరంలో విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లోనే టాయిలెట్లను, హ్యాండ్ వాష్ లను, పరిసరాలను నీరు నిలవకుండా పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలని, పాఠశాల సంబంధించిన గేట్ మరమ్మతులు, ఇతర పనులను చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ ఆర్.రవీందర్,జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, పాఠశాల హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఎంఈఓ సురేందర్, ఏపిఎం దివ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్వేత, క్లస్టర్ మెంబర్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట మే 30 ( ప్రజా జ్యోతి )ఏఐసీసీ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొంది ప్రజల మన్నలను పొందుతు కాంగ్రెస్ పార్టీలో కూడా జిల్లా అధ్యక్షులు మొదలై జాతీయ కార్యదర్శి గా ఉన్నారని అటు పార్టీలో ఇటు ప్రజల్లో మంచిపేరు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, ఒగ్గు రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, పెద్దలింగపూర్ ఎంపిటీసీ కర్ణాకర్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు జమాల్,కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్,తుమకుంట్ల రాజేందర్ రెడ్డి,సావనపల్లి రాకేష్, ఉస్మాన్, శ్రీనివాస్, నృత బాబు, తిరుపతి,పోతారాజు పర్శరాములు, అవారు బాలయ్య, వెంకటేష్ గౌడ్, ఎర్రోజు కిషన్,బడుగు లింగం, బాలిరెడ్డి,గూడ నరేందర్ రెడ్డి, కుమార్, మంజూరు అలీ,తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు గా కృష్ణ



గోదావరిఖని, మే 30 (ప్రజాజ్యోతి) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లుగా గోదావరిఖనికి చెందిన ఐ.కృష్ణ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో టిఎల్ జిబికేఎస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణ 1978లో పిడిఎస్ యులో చేరి ఆ తర్వాత సింగరేణి గని కార్మికునిగా సింగరేణి కార్మిక ఉద్యమాలలో మమేకమైన గోదావరి లోయ బొగ్గు గనికార్మిక సంఘం కార్యకర్తగా 1987 -91 వరకు పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. ఆ తర్వాత 1991 లొ సింగరేణిలో ఉద్యోగిగా చేరారు.1987 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర కార్యదర్శిగా ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఐ కృష్ణ తిరిగి పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. కాగాకే కృష్ణ ఎన్నికపై జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్ , ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ప్రధాన కార్యదర్శి బి . అశోక్ మొగిలి సహాయ కార్యదర్శి, డి బుచ్చమ్మ కోశాధికారి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## జీలుగ విత్తనాలకు రైతుల పడిగాపులు

గంభీరావుపేట మే 30 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల రైతులకు సరిపడా జీలుగ వంటి పచ్చిరొట్ట విత్తనాలు లభించక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీలుగ విత్తనాల కోసం మండల కేంద్రాల్లోని రైతులు ఎరువుల కేంద్రాల వద్ద జీలుగ విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. రైతుసేవా కేంద్రాల వద్ద జీలుగ విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గంభీరావుపేట కొత్తపల్లి రెండు కేంద్రాలకు జీలుగ విత్తనాలు 500 బస్తాలు మాత్రమే వచ్చాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. గత సంవత్సరం 20 వేల ఎకరాలకు పైచిలుకు సాగు చేశారని. ఈసారి కూడా అంతే సాగు చేసే అవకాశం ఉంటుంద జీలుగ విత్తనాలు అందకపోవడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు అధికారులు వెంటనే స్పందించి సరిపడా విత్తనాలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**త్వరలో టీ డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం**



ప్రజాజ్యోతి,కరీంనగర్ : నగరంలోని టి డబ్ల్యూ జె ఎఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు జయందర్ అధ్యక్షతనశుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, నల్లగొండ సత్తయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ టీ డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టి డబ్ల్యూ జె ఎఫ్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ముఖ్య డిమాండ్ అయిన నివేషణ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైల్వే పాసులను పునరుద్ధించలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోర్త్ స్టేట్ అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించని యెడల రాబోవు కాలంలో మరిన్ని ఉద్యమాలు చేపడుతామన్నారు.ఈ సమావేశంలో సతీష్, సాగర్, కనుకయ్య, ఎన్. సతీష్, రమేష్, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతారనె విశ్వాసం బీసీలకుంది

**రాష్ట్రంలో ప్రత్యేక కులగణన కమిషన్ ఏర్పాటు చేయాలి**
**కేసీఆర్ చేసిన పొరపాటు రేవంత్ చేయడనె అనుకుంటున్నాం..**
**రిజర్వేషన్లు పెంచి బీసీల వాటా బీసీలకు దక్కాకె స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి..**
**స్థానిక ఎన్నికలు మూడు నెలలు వాయిదా వేయాలి..**
**బీసీ కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశంలో సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో : రిజర్వేషన్లు పెంచి బీసీల వాటా బీసీలకు దక్కాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాల లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ మరియు జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు పెంపు భవిష్యత్తు కార్యాచరణ సెమినార్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తారనె ఇప్పటికీ నమ్ముతున్నామని, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తారని బిసిలు విశ్వసిస్తున్నారని అన్నారు. జూన్ 4న ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్రంలో కులగనణ చేపట్టడానికి ప్రత్యేకంగా ఒక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేసి తక్షణమే కులగనన ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళతామని అధికారికంగా ఈరోజు వరకు ఎక్కడ కూడా చెప్పలేదన్నారు బీసీలకు గతంలో రిజర్వేషన్లు తగ్గించి అన్యాయం చేసిన కేసీఆర్ చేసిన పొరపాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేయడని తాము ప్రగాఢంగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో బీసీ కులాల లెక్కలు తీయకుండా బీసీ రిజర్వేషన్లు తగ్గించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను రాజకీయంగా గొంతు కోశారని, బిసి కుల గణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడమే కాకుండా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎన్నికల బహిరంగ సభలలో అదే విధంగా, స్వయంగా బీసీ సంఘాలకు హామి ఇవ్వడంతో బీసీలు విశ్వసించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేశారని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర క్యాబినెట్లో, అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీలో సమగ్ర కులగనణ చేపడతామని ఏకగ్రీవ తీర్మానం చేశారని అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26 ను తీసుకువచ్చి 150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించిందని ఆయన అన్నారు. ఇదే సమయంలో పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జూన్ 4 వరకు కులకన ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయిందని అనుకుంటున్నామన్నారు. కులగణన, రిజర్వేషన్ లపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు పదేపదే మొన్నటి ఎన్నికల్లో కూడా హామీ ఇచ్చినందున వారి మాటలను విశ్వసిస్తున్నామని ఎన్నికల కోడ్ జూన్ 4న ముగియగానే రెండు మూడు రోజుల్లోనే రాజ్యాంగబద్ధమైన ప్రత్యేకంగా ఒక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేసి ఆ కమిషన్ ద్వారా సమగ్ర కులగనణ చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఎన్నో సంవత్సరాలగా పోరాడి కులగనణ అంశాన్ని ఒక ప్రధాన అంశంగా తీసుకు వచ్చామని, ఈ ప్రక్రియను పక్కదారి పట్టించడానికి గతంలో రిజర్వేషన్లు తగ్గించి బీసీలను రాజకీయంగా అణచివేసిన వాళ్లే తెర వెనక ఉండి బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిజంగా బీసీలకు ఏ పార్టీ అయినా, ఎ ప్రభుత్వమైనా అన్యాయం తలబెట్టాలని చూస్తే ముందు వరసలో ఉండి పోరాడేది మేమే అని, ఇది గమనించాలని ఆయన బీసీలను కోరారు, త్వరలోనే కులగనన ప్రక్రియను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక కులగనణ కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ 136 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవనున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ లు మాట్లాడుతూ శాస్త్రీయమైన కుల గణన ద్వారానే భవిష్యత్తులో ఎలాంటి న్యాపరమైన వివాదాలు రాకుండా బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉంటుంది అని కులగనన లేకుండా ఇతర మార్గాల ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాదని ఆయన అన్నారు. బిహార్ రాష్ట్ర తరాహాలోననే తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగనణ చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బీసీ కులగనణ సాధించడానికి ప్రభుత్వం మీద పార్టీలకతీతంగా బీసీ సంఘాలు కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాడాలన్నారు. ప్రభుత్వం భర్తీ చేయబోయే నామినేటెడ్ పోస్టుల్లో, వైస్ ఛాన్సలర్ పదవులలో జనాభా దామషా ప్రకారం 50% కోటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలకు అన్ని రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలని ఇందుకు బీసీలంతా సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగా శ్రీనివాస్ ,బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివిస్ ఆనంద్,రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్,, వివిధ జిల్లాల అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ,నల్లవెల్లి ,శంకర్, మల్లేష్ యాదవ్,గాజుల నాగరాజు ,ఐల ప్రసన్న,అరుణ,జలజ,తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిలో రాణించాలి

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

రుద్రంగి మే 30 ప్రజా జ్యోతి: యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం రుద్రంగి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ మెడికల్ ఏజెన్సీ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించేందుకు ఆసక్తి చూపించాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలతోపాటు స్వయం ఉపాధి మార్గాన్ని సైతం ఎంచుకొని రాణించేందుకు ముందుకు రావాలన్నారు. స్వయం ఉపాధి రంగంలోనూ మంచి ఫలితాలు సాధించవచ్చని నలుగురికి ఉపాధి కల్పిస్తున్నట్టు ఉంటుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆర్మీ అగ్నివీర్ ఫలితాల్లో**

## క్వాలిఫై అయిన కోరుట్ల విద్యార్థి

కోరుట్ల టౌన్,మే 30 ( ప్రజాజ్యోతి ) కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆర్మీ అగ్నివీర్ ఫలితాలు గురువారం వెలువడినా యి, ఈ ఫలితాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన మొహ్మద్ అనాస్ క్వాలిఫై అయినాడు.ఈ సందర్భంగా మొహ్మద్ అనా స్ ను తండ్రి మొహమ్మద్ రఫీతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు అలాగే పలువురు పట్టణ ప్రజలు అభినందించారు.





**వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు**

## ఆర్జిత సెలవులు నిలువ చేయుటలో వ్యత్యాసాలు ఎందుకు?

**రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు**
**జాలి మహేందర్ రెడ్డి**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రాష్ట్రంలో పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ వేసవి సెలవులు ఇస్తారు. ఈ వేసవి సెలవుల్లో ఎస్ఎస్సి పరీక్షల రిజల్ట్ వచ్చిన తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్ కు సెలవుల్లో పని చేసినందుకు గాను ఆర్జిత సెలవులు నిల్వ చేస్తారు. అదేవిధంగా జూన్ మూడవ తేదీ నుండి బడిబాట కార్యక్రమము నిర్వహించు సందర్భంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటారు. జూన్ 12వ తారీకు వరకు ప్రభుత్వమే వేసవి సెలవులు ప్రకటించి. సెలవుల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించే క్రమంలో హైస్కూల్ల ప్రధానోపాధ్యాయులకుమాత్రమే వేసవి సెలవులు కోల్పోయారని ఆర్జిత సెలవులు నిల్వ చేస్తారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల కరెం టు పనులు సివిల్ వర్క్ లను ప్రతిరోజు పర్యవేక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మరియు బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్న పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ఎలాంటి ఆర్జిత సెలవులు నిల్వ చేయకుండా మొండి చేయి చూపిస్తున్నారు. వేసవి సెలవులు కోల్పోయి పనిచేస్తున్న వారికి అందరికీ ఆర్జిత సెలవులు నిలువ చేసుకునే విధంగా రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వాలని, లేనియెడల విద్యాశాఖలోని పాఠశాలలను నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ గా ప్రకటిస్తూ, మిగతా ఉద్యోగుల మాదిరిగా ఆర్జిత సెలవులు నిలువ చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 30: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2 ఆదివారం రోజున తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం ఎనిమిది గంటల 45 నిమిషాలకు జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు తహసిల్దార్ జాహీద్ పాషాతెలిపారు ఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## 108 లో మహిళా ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



గంభీరావుపేట మే 30 (ప్రజా జ్యోతి): పురిటి నొప్పులతో బాధపడుతూన్న మహిళకు 108 సిబ్బంది పురుడు పోయగా ఆడ బిడ్డకి జన్మనిచ్చిన సంఘటన గంభీరావుపేట మండలం గోరంటల కు చెందిన జిల్లా సరిత కుటుంబ సభ్యులు 108అంబులన్స్ కి సమాచారం అందించగా సమాచారం అందుకున్న సిబ్బంది ఈఏంటి సాయి కృష్ణ. పైలట్ నాగరాజు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరాలిస్తుండగా మార్గం మద్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావటం తో అంబులెన్స్‌లో సులభ ప్రసవం లో ఆడ బిడ్డకి జన్మ నిచ్చింది. తల్లిని బిడ్డని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌లో చేర్చారు. తల్లి బిడ్డ సురక్షింతంగా వున్నార అని వైద్యులు తెలిపారు. గర్భిణికి సులభ ప్రసవం చేసిన 108 సిబ్బందిని పలువురు అభిమానందించారు.

## హనుమాన్ దీక్షపరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ ఎంపీపీ

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 30: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో హనుమాన్ దీక్షపరులకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దీక్షపరులకు స్వయంగా వడ్డించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్ మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య పెద్ద రాతి పల్లి గ్రామ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాయి టెంకం శివరామ కృష్ణ ఆంజనేయ మాలదారులు తదితరులు పాల్గొన్నారు





## పనులను నాణ్యతతో చేపట్టాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల ప్రతినిధి, మే 30 (ప్రజాజ్యోతి) : అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను నాణ్యతతో చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం సాయంత్రం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్, వీక్లీ బజార్, చిలుక వాడల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న అన్ని పనులను (కాంపోనెంట్) ఒకేసారి చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఈఈ రహమాన్, హౌసింగ్ డిప్యూటీ ఈఈ రాజేశ్వర్, జిల్లా విద్యా శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ కంపోస్టు షెడ్స్ సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి





జమ్మికుంట, మే30( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి,సిరిసేడు గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి ఏ రవీందర్ గురువారం సందర్శించారు. గురువారం స్థానిక ఎంపీవో వెంకటేశ్వర్లు సిరిసేడు గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరపు అంకూస్ తో కలిసి గ్రామంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం,కంపోస్టు షెడ్,వైకుంఠ ధామం,నర్సరీ, క్రీడా ప్రాంగణాల ను జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పనులను పంచాయతీ అధికారి పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్టు ఎంపీవో వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఘనంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు

మెట్ పల్లి ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టిన రోజును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్ర సాద్, కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, షేక్ బత్తుల భరత్, జాకీర్, నరేష్, మన్నే గంగాధర్, ప్రసాద్, సురేష్, ఎల్లేశం, రజాక్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# రైతులకు అవసరమైన మేర విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు**
**రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని జిల్లా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ లిమిటెడ్ ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -30: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని జిల్లా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ లిమిటెడ్ ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో స్టాక్ పెట్టుకున్నమని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 57 వేల ఎకరాలకు అవసరమైన 1,65,000 ప్యాకెట్స్ విత్తనాలకు ఇప్పటివరకు 71 వేల పత్తి ప్యాకెట్లు నిల్వ ఉంచడం జరిగిందని, అమ్మకాలకనుగుణంగా మిగతా ప్రత్తి ప్యాకెట్లు తెప్పించడం జరుగుతుందన్నారు. ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుంది. జీలుగ విత్తనాలు జిల్లాకు 2717.5 క్వింటాళ్లు, జనుము 599.2 క్వింటాళ్లు సరఫరా అయినాయని, జీలుగ క్వింటాలు ధర 9300 కాగా, రూపాయలు 5580 రాయితీ తో, రైతు రూపాయలు 3720 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.జీలుగ 30 కిలోల బస్తాకు 60% రాయితీతో తీసివేస్తే రైతు రూపాయలు 1116 చెల్లించాల్సి ఉంటుందని, 30 కిలోలు రెండున్నర ఎకరాలకు విస్తీర్ణానికి సరిపోతుందని, జనుము క్వింటాల్ ధర రూపాయలు 9050 కాగా, 5430 రూపాయలు రాయితీతో, రైతు 3620 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. జనుము 40 కిలోల బస్తాకు 60% రాయితీతో రైతు 1448 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎల్ హెచ్ డి ఆపరేటర్ ప్రతాప్ మృతిపై అధికారులే బాధ్యత వహించాలి

**కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పాటు**
**కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి**
**తెలంగాణ ప్రజా ఫ్రంట్పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 30: పెద్దపల్లి జిల్లా రామగుండం రీజియాన్ పరిధిలోని 11 ఇంక్లైన్ గనిలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఎల్ హెచ్ డి ఆపరేటర్ డ్రైవర్ ఇజ్జగిరి ప్రతాప్ పై నుండి ఎల్ హెచ్ డి వెహికల్ వెళ్లి మృతి చెందిన ఘటనకు గని అధికారులే పూర్తి భద్యత వహించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి, అధికారులకు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేదని ఆరోపించారు. రక్షణ పరమైన చర్యలు తీసుకోకుండా కార్మికుని మృతికి కారణమైన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోని హత్యయత్నం కేసు నమోదు చేసి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గతంలో సింగరేణి లో ఎన్నో ప్రమాదాలు జరిగిన వాటినుండి సంస్థ పాఠాలు నేర్చుకోకపోవడంతో పాటు రక్షణ పరమైన చర్యలు తీసుకోకపోవడం ఇలాంటి ప్రమాధాలకు కారణమని అన్నారు. గని అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ,వారిపై హత్యయత్నం కేసు నమోదు చేసి,అట్టి అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. అలాగే మృతుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని,కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గౌడ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి, మే 30 (ప్రజాజ్యోతి) : ఇటీవల అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు కాలిపోయి గౌడ కులస్తుల జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 1200కి పైగా ఈత చెట్లు దగ్ధంకాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం దగ్ధమైన ఈత వనాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ భాషా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్తెయ్యతో నష్టపరిహారంగురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సిరికొండ గ్రామంలో సుమారు 1200 పైగా ఈత చెట్లు కాలిపోవడం చాలా బాధాకరమని, దీనిపై ఆధారపడ్డ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, గ్రామానికి సంబందించిన పలు సమస్యలను విప్ దృష్టికి తీసుకురాగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, జెడ్పిటిసి రాజేందర్, మాజీ సర్పంచులు తిరుపతి, అశోక్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి, పార్టీ నాయకులు సిగిరి అంజిత్, మహేష్, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మల శంకర్



మెట్ పల్లి ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి) : బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మల శంకర్ ను జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ లో గురువారం సమావేశం ఏర్పాటు చేసి వివిధ జిల్లాల నాయకుల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ఈ సోసైటీలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తక్షణమే స్పందిస్తూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నల్ల వెంకటేశ్వర్లు, మాచర్ల సదానందం, పోతు సత్యనారాయణ, బాలే అజయ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్నకు 'వెలిచాల 'పది లక్షల విరాళం

వేములవాడ, మే 30, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు రూ.10లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. తాను దేవస్థానానికి ఉడతా భక్తిగా రూ.10 లక్షల రూపాయలు విరాళాన్ని అందిస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, ఆలయ అధికారులకు రూ.10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

### రాజన్న సేవలో భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఈఓ రమాదేవి



వేములవాడ, మే 30, (ప్రజాజ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈఓ ఎల్ రమాదేవి వేములవాడ రాజన్నను గురువారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కోడే మొక్కు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణ మండపంలో వేదోక్త ఆమెకు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ లడ్డు ప్రసాదం అందజేశారు. రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణకు ఎల్ రమాదేవి భద్రాచల శ్రీ రామచంద్ర స్వామి వారి ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పరివేక్షకులు అలీ శంకర్ ,వరి నరసయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ సంక పెల్లి పవన్, సిసి ఎడ్ల శివసాయి ఉన్నారు.

## జిల్లాలో ఎరువులు విత్తనాలకు కొరత లేదు

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మే 30, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖరీఫ్ సాగు కోసం విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలో ఖరీఫ్ సాగులో భాగంగా వరి, పత్తి ఇతర పంటల విత్తనాలు, ఎరువులకు ఎలాంటి కొరత లేదని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎరువుల దుకాణ డీలర్లు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి, ఎవరూ ఆందోళనలకు గురికాకుండా సహకరించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### చిన్నతనం నుండి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి
### స్వశక్తి మహిళా సంఘాల ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు
### రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన కలెక్టర్





పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే –30: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు ఉపాధి కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు స్కూల్ యూనిఫాం కుట్టే సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్, మహిళలతో కలిసి ఏకరూప దుస్తులు కుట్టారు. ప్రస్తుతం సుందిళ్ళ గ్రామంలో స్వశక్తి సంఘాలకు 1728 మంది విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తుల కుట్టే ఆర్డర్ అందించామని, మొదటి జత దుస్తులు కుట్టడం పూర్తయిందని, ప్రస్తుతం రెండవ జత దుస్తుల కుట్టుడు పని జరుగుతుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి ఆర్డర్ స్వశక్తి మహిళా సంఘాలకే అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్డర్ల పైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను సైతం మహిళా సంఘాలు అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఆసక్తి గల వారికి బ్యూటిషన్ కోర్సులు నేర్పిస్తామని, అదే విధంగా కొన్ని మహిళా సంఘాలు కలిసి విజయ డైరీ తో ఒప్పందం చేసుకొని చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటున్నాయని, ఈ రకంగా వివిధ ఉపాధి అవకాశాలు మహిళా సంఘాలకు కల్పించేందుకు పూర్తి సహకారం అందజేస్తామని, అనంతరం మహిళా సంఘాల మహిళలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ. ఆర్ రవీందర్ పాఠశాల అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలతో ప్రజలను మోసం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

### మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే వారి ఇండ్లు, స్థలాలపై దాడులు
### 11 మందిపై కేసులు, 09 మంది బైండోవర్
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







సిరిసిల్ల, మే 30, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిలాల్లో మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడులకి సంబంధించిన పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మూఢనమ్మకాలు, మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే ఇండ్లు, స్థలలపై ఏకకాలంలో పోలీసులు దాడులు నిర్వహించి, 11 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా 09 మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బోయినపల్లి మండలం కోరేంకు చెందిన జవ్వాజి ధనుంజయ్, రుద్రంగికి చెందిన అంబటి నర్సయ్య, చంద్రగిరికి చెందిన బొమ్మేళ మల్లేశం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురంకు చెందిన జగిరి పర్శరములు, గొట్టే రామస్వామి, గొట్టె వెంకటరాములు, గొట్టె శ్రీనివాస్, గొట్టె సురేందర్, గొట్టె శ్రీకాంత్, గొట్టె ప్రవీణ్ కుమార్, సిరిసిల్లకు చెందిన కడామంచి రామస్వామి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కొనరావుపేటకు చెందిన గొట్టే రవీందర్, చందుర్తికి చెందిన గొట్టే రామకృష్ణ, కొనరావుపేటకు చెందిన గొట్టే దయాకర్, మహమ్మద్ మజర్ అలీఖాన్, తంగాళ్లపల్లికి చెందిన అన్నలదాస్ దశరతం, కంపెల్లి మహేష్, ముస్తాబాద్ మండలం నామాపూర్ కు చెందిన నడికుల నాగేంద్ర, సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్ కు చెందిన టేకు నర్సయ్య, కడమంచి దుర్గయ్యలను బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత శాస్త్ర సాంకేతిక రంగంలో అడుగిడుతున్న పరిస్థితుల్లో ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవలే తప్ప మూఢనమ్మకాలు , చేతబడి,మంత్రాలు, నమ్మి ఇబ్బందుల్లోకి వెళ్లవద్దని,ముఖ్యంగా ఇలాంటివి నమ్మడం వల్ల ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. ప్రతి వ్యక్తి చదువుకొని విజ్ఞానాన్ని పెపొందిన్చుకోవాలని సూచించారు. అనారోగ్యం పాలైన వ్యక్తులు భూతవైద్యులను ఆశ్రయించకుండా ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలని సూచించారు.మంత్రాలు, మూఢనమ్మకాల నెపంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు, ఇతరత్రా వాటికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఈ రోజుల్లో నిరక్షరాస్యుల తోపాటు కొంతమంది చదువుకున్న వారు కూడా ఈ మూఢనమ్మకాలకు లోనై ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో జిల్లా పోలీస్ శాఖ తరుపున , జన విజ్ఞాన వేదిక వంటి సంస్థలు ద్వారా ఇలాంటి వాటికి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేయడం జరుగుతుందన్నారు.చేతబడి, మంత్రాలు,మూఢనమ్మకాల పేరుతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

### ఆర్డీవో ఎన్.శ్రీనివాస్

మెట్ పల్లి ప్రతినిధి మే 30 (ప్రజా జ్యోతి) : వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు, వయోధికుల రక్షణ చట్టం అవగాహన పుస్తకాలను మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వయోధికుల చట్టం కింద తల్లిదండ్రులు దాఖలు చేసిన కేసులను విచారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, మెట్ పల్లి డివిజన్ పరిధిలో సేవలను అందిస్తున్న సీనియర్ సిటిజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్ లను ఆర్డీవో అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, జిల్లా,డివిజన్, మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# యావత్ తెలంగాణ ఒక్కటే అనే నీతిని జగానికి చాటుదాం

వేములవాడ, మే 30, (ప్రజాజ్యోతి): తెలంగాణ అధికారిక చిహ్నంపై, జయ జయహే తెలంగాణ గీతంపై బిఆర్ఎస్ చేస్తున్న రాద్ధాంతంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన అందెశ్రీ రాసిన పాట జయ జయహే తెలంగాణ తెలంగాణ ఉద్యమ పేరుట అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పరిపాలించి జయ జయ తెలంగాణ రాష్ట్ర గీతం చేయాలని సోయి లేని వారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించి జూన్ 2న ప్రకటించడానికి నిర్ణయం తీసుకొని రచయిత కవి అందెశ్రీ కి స్వర కల్పన రూపకల్పన చేయమని ఇస్తే ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణికి ఇస్తే తెలంగాణ గీతం, చిహ్నంపై అసవసర రాద్దాంతానికి అవకాశం ఇస్తున్నారన్నారు. తెలంగాణ గీతం గురించి ఎందుకు అబ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, తెలంగాణ ఆర్తి, గుండెతడి తెలిసిన అణగారిన వర్గానికి చెందిన అందెశ్రీ గీతానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాభిషేకం చేస్తుంటే సహించ లేకనే కొత్త రగడ చేస్తున్నారని మండిపడ్డారు. జయజయహే గీతానికి ప్రశస్త్యం దక్కకుండా యాగి చేస్తున్నారని, ఆంధ్ర మూలాలు వున్న వ్యక్తి మ్యూజిక్ కంపోజ్ చేస్తే తెలంగాణ పాట మైల పడుతదా? స్వరాష్ట్రంగా ఏర్పాటై పదేల్లు అయినాకా కూడా ఇంకా ప్రాంతీయ పంచాయితి దేనికి అన్నారు. ఎవరితో స్వర కల్పన చేయించాలో రచయిత అందేశ్రీ ఇష్టం. రచయితకు స్వేచ్ఛ ఉండోద్దా అన్నారు. ఈయనతోనే మ్యుజిక్ కొట్టించాలని, ఆయనతోనే చేయించాలి అని చెప్పడానికి మీరేవరని ప్రశ్నించారు. ఇది దొరగడిల పాట కాదని, మిరు చెప్పినట్లు గానం చేయడానికి దొరలను దిగంతాలకు తరిమిన మట్టి మాట మీ మరుగుజ్జు వాదనను నుకోవాలన్నారు. తెలంగాణ వాదం అంటే సంకుచిత భావాల సమాహారం కాదని, విశాల దృక్పథం అన్నారు. అందుకే అందేశ్రీకి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. పొట్టకూటీ కోసం వచ్చిన వారితో తెలంగాణకు పంచాయితి లేదని, పొట్ట కొట్టే వాల్లతోనే పంచాయితి అని ఉద్యమంలో మనం చెప్పుకున్నాం కదా అని, ఆ సోయి ఎక్కడ పోయిందన్నారు. అస్కార్ అవార్డు గ్రహిత ఎం ఎం కిరవాణి, ఆంధ్ర తల్లిదండ్రులకు పుట్టి ఉండవచ్చని, ఏనాడైనా తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిర◌కించాడా అన్నారు. సమైక్య రాగం ఆల పించడా? కలలకు ఎల్లలు లేవని, హద్దులు సరిహద్దులు అసలే లేవన్నారు. ప్రత్యేక తెలంగాణ తనకు తానుగా సొంత అధికారిక గీతాన్ని ఆమోదించుకుంటున్న సందర్భం అని, మంచి పండగ రోజు అన్నారు. ఈ పండగ రోజున మన రాజకీయ వివాదాలను పక్కన పెడుతామని, యావత్ తెలంగాణ ఒక్కటే అనే నీతిని జగానికి చాటుదాం అన్నారు. అయినా బీఆర్ఎస్ కు తెలంగాణ సోయి ఎక్కడిదన్నారు. యాదాద్రి ఆర్కిటెక్ట్ గా ఆంధ్ర సాయిని నియమించినప్పుడు ఎక్కడ పోయింది మీ పౌరుషం అన్నారు. ఆంధ్రుల కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని కేసీఆర్ అన్నది యాదికి లేదా అన్నారు. ఆంధ్ర కోడలు సమంతను తెలంగాణ చేనేత బ్రాండ్ అంబాసిడర్ గా, ఆంధ్ర అమ్మాయి మంచు లక్ష్మిని తెలంగాణ స్వచ్ఛ భారత్ బ్రాండ్ అంబాసిడర్ గా, రాష్ట్రానికి సంబంధం లేని రకుల్ ప్రీత్ ని బాలిక విద్యకు బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్ నియమించినప్పుడు తెలంగాణ సోయి లేదా అని విమర్శించారు. ఉద్యమంలో వేనోళ్ళ పాడిన జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం అన్న గేయాన్ని కటిక దరిద్రంలో పుట్టి తన స్వరాన్ని స్వరాష్ట్రం కోసం మండించిన తెలంగాణ బిడ్డ అందెశ్రీ అన్నారు. అందెశ్రీ కి ఎక్కడ గౌరవం దక్కుతుందో అన్న దుర్బుద్ధి తో రాష్ట్ర గేయంగా పెట్టకుండా కెసిఆర్ తొక్కిపట్టిండన్నారు. అలాంటి గేయానికి కాంగ్రెస్ సర్కార్ పబ్బతి పడితే కెసిఆర్ కి ఎందుకు నొప్పి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందెశ్రీ గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటిస్తుందని, దాన్ని తట్టుకోలేక పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే ఉద్యమంలో కిరవాని ఆంధ్ర అని కొర్రీలు పెడుతున్నారన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నంపై వివాదం ఎందుకు అన్నారు. రాచరికపు ఆనవాల్లు లేకుండా తెలంగాణ తిరుగుబాటు తత్వం, శ్రమైక జీవన విధానం, ఒక్కడి మట్టి మనుషుల పోరాటాలు, అస్థిత్వ ప్రతీకలకు ప్రతిబింబంగా తెలంగాణ చిహ్నాన్ని ప్రజలు, ఉద్యమకారులు, మేదావులు, ప్రజా సంఘాల ఆకాంక్షల మేరకు రూపుదిద్దుకుంటుందన్నారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లు తెలంగాణకు తీపి గుర్తులే కాని చిహ్నాన్ని ఆ రెండు గుర్తులకు పరిమితం చేయడం సరికాదనే భావన ఉందన్నారు. అందుకే చిహ్నాన్ని మరింత విస్తృత పరుస్తుంది ప్రభుత్వం అని, దాంట్లో కూడా రాజకీయం ఎందుకు అన్నారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ అంటే గౌరవం ఉందని, కానీ ప్రభువెక్కిన పల్లకి కాదోయ్, అది మోసిన బోయీ లెవ్వరు అనే చరిత్ర మనకు ఇప్పుడు కావాలన్నారు. వేటగాడి చరిత్ర ఒక్కటే చరిత్ర కాదని, గాయ పడ్డ లేడి పిల్ల చరిత్ర కూడా చదవాలన్నారు. అందుకే తెలంగాణ కీర్తి, ఆర్తి, పోరాటం, చైతన్య ప్రతికలకు చిహ్నంలో స్థానం కల్పిస్తున్నాం అన్నారు. అధికారం పోయాక కేటీఆర్ కెసిఆర్ తెలంగాణ ప్రజలపై వలకబోస్తున్న ప్రేమను ప్రజలంతా గమనిస్తున్నారని, తెలంగాణ ప్రజలపై ఇంత ప్రేమ వలకబోస్తున్న మీరు అసలు మీ పార్టీ నుండి తెలంగాణ పదం ఎందుకు తీసివేసీ భారత రాష్ట్ర సమితిగా ఎందుకు మార్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మీరు మీ పార్టీ నుండి తెలంగాణ పాదం తీసివేసినప్పుడే తెలంగాణ ప్రాంత ప్రజలతో పేగు బంధం తెంపుకున్నారని, అందుకే మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి ఎన్ వెంకటేశం కుటుంబానికి పరామర్శ



వేములవాడ, మే 30, (ప్రజాజ్యోతి): రాజన్న ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్ వేంకటేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, సదరు ఉద్యోగి కుటుంబానికి ఆలయ ఈఓ రామకృష్ణ ఉద్యోగులతో కలసి గురువారం పరామర్శించారు.వారి వెంట ఏఈఓ నవీన్, శివ, శ్రీనివాస్, హరిహారనాథ్ ఉన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ. 1.53 కోట్లు



వేములవాడ, మే 30, (ప్రజా జ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి 28 రోజుల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో రూ.1 కోటి 53లక్షల,48 వేల 267 రాగా, బంగారం 157 గ్రాముల,300 మిలిగ్రాములు, వెండి 12కిలోల,500 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులతో పాటుగా శ్రీ భ్రమరాంబిక సేవా సమితి వారు పాల్గొన్నారు.

# ఇంక్లైన్ ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి

**మృతదేహాన్ని సందర్శించిన సంస్థ సీ అండ్ ఎండి**
**బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి**
**కార్మిక సంఘాల నాయకులు**



గోదావరిఖని, మే 30 (ప్రజా జ్యోతి) సింగరేణి ఆర్జి వన్11 ఏ ఇంక్ లైన్ లో బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లోఎల్ హెచ్ డి ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ చెందాడు. ప్రతాప్ నైట్ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు ఎల్ హెచ్ డి బండి అతనిపై నుంచి వెళ్లడంతో ప్రతాప్ కడుపు భాగం నుజ్జు నుజ్జు అయింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా బుధవారం వివిధ కార్మిక సంఘాల నాయకులు స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సందర్శించి సంతాపం ప్రకటించారు.సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం బుధవారం గోదావరి ఖని ఏరియా ఆసుపత్రి లో ప్రతాప్ మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు

**ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి :ఐఎఫ్టియు**

ఏరియాలోని 11A ఇంక్ లైన్ గనిలో జరిగిన ప్రమాదానికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కార్యదర్శి సాలిగామ మల్లేష్,ఈదునూరి నరేష్ డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో యూనియన్ నాయకులు మృతదేహాన్ని సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రమాదాలు జరిగినప్పటికి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరి నిర్లక్ష్యానికి ఇజ్జగిరి ప్రతాప్ అనే ఎల్ హెచ్ డి ఆపరేటర్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు.ఈ మేరకు ఆర్ జీవన్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. అనంతపురం వారు మృతుని కుటుంబానికి పరామర్శకు వచ్చిన సింగరేణి చైర్మన్ తో మాట్లాడారు. మృతుని కుమారుడికి సూటబుల్ జాబు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం కొమరన్న, శేఖర్, బాబన్న పాల్గొన్నారు.

**యాజమాన్య రక్షణ వైఫల్యమే గని ప్రమాదానికి కారణం :టిఎన్టియుసి**

గోదావరిఖని ఆర్జీ వన్ లో జీడికే 11 ఇంక్లైన్ లో గని ప్రమాదంలో ఎల్ హెచ్ డి ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ కి సింగరేణి అధికారుల నిర్లక్ష్యమేనని సింగరేణి కాలరీస్ లేవర్ యూనియన్ టి ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఆరోపించారు. బుధవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ప్రతాప్ మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ రామగుండం 1లో గని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ప్రమాదానికి కారణమైన అధికారులు,ఏరియా జీఎంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రమాదంలో మరణించిన ఇజ్జగిరి ప్రతాప్ కు రూ.రెండు కోట్ల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం, 250 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి , సల్ల రవీందర్, పెగడపల్లి రాజనర్సు, చిటికెల రాజలింగం , బక్కి వీరేందర్ , సుందిళ్ల స్వామి పాల్గొన్నారు.

# ఒకే రకం కంపెనీ పత్తి విత్తనాల కోసం ఆరాట పడవద్దు

**వ్యవసాయ అధికారులతో సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: రైతులు ఒకే రకం కంపెనీ పత్తి విత్తనాలను తరచూ వాడకుండా, వివిధ రకాల కంపెనీల విత్తనాలను వాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పత్తి విత్తనాలు, పచ్చిరొట్ట ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాల సరఫరాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 48 వేల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చావు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు లక్ష ఇరవై వేల పత్తి ప్యాకెట్లు అవసరమవు తాయని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా లక్ష 30 వేల పత్తి విత్తనాల ప్యాకెట్లను రైతులకు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువు ఎంత దోహదపడుతుందని తెలిపారు. గత సీజన్లో 10 వేల ఎకరాలకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశామని చెప్పారు. ఈ సీజన్లో 11250 ఎకరాలకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 75 శాతం విత్తనాలను 40 శాతం సబ్సిడీపై రైతులకు అందజేశామని తెలిపారు. మిగతా 25 శాతం విత్తనాలను రెండు రోజుల్లో అందజేస్తామని పేర్కొన్నారు. విత్తనాలు విక్రయించే షాపుల్లో వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తనిఖీల సందర్భంగా రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించాలని, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా అనుమానం ఉంటే విచారణ జరపాలని సూచించారు. తనిఖీలు చేసే సమయంలో వీడియోలు తీసి వాటిని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రసారమయ్యేలా వ్యవసాయ అధికారులు చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో పత్తి విత్తనాల కోసం రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. పంటల సాగులో రైతులకు నిరంతరం వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు అధిక దిబడులు సాధించి ఆర్థిక అభివృద్ధి చెందేలా నిరంతరం ప్రోత్సహించా లని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ ఏడీఏలు రణధీర్ రెడ్డి, రామారావు, సునీత, జిల్లాలోని వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

